జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 12-8-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 423 పేజీలు: 4 వెల: రూ.7



# జల జగడం

* వంశధార నీటిపై ఎమ్మెల్యేల మధ్య రచ్చరచ్చ
* వంశధారపై హక్కు జిల్లా ప్రజలందరిదీ
* వారబందీ విధానం అమలు చేయాలి
* పలాసకు నీరు రాకుండా నరసన్నపేట ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారు.. అన్న పలాస ఎమ్మెల్యే
* ముందున్నారని నీటిని వాడుకుంటారా
* మా రైతుల పరిస్థితి ఏం కావాలి
* 12 అర్ధరాత్రి వరకూ వేచిచూస్తాం
* ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి
* ఆ తర్వాత నీటిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని శిరీష ఆగ్రహం
* పోలీసు కేసు పెడతామని హెచ్చరిక
* రైతుల కోసం పోరాడుతాం
* మంత్రి అచ్చెన్న దృష్టికి తీసుకువెళ్లాం
* కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**శ్రీకాకుళం, ఆగస్టు 11 (వార్త):** వంశధార నీటి విషయమై ముగ్గురు ఎమ్మెల్యేల మధ్య రచ్చరచ్చవుతోంది. వంశధార కాలువ నీరు నరసన్నపేట, టెక్కలి నియోజకవర్గాల మీదుగా పలాస నియోజకవర్గానికి చేరుతుంది. వారబందీ విధానం ప్రకారం ఈ నీటిని వాడుకోవాల్సివుంది. అయితే ఈ కాలువ నీటిని నరసన్నపేట, టెక్కలి నియోజకవర్గాల రైతులు వాడుకుంటూ పలాసకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. దీంతో పలాస నియోజకవర్గ రైతులు అక్కడి ఎమ్మెల్యే శిరీష దృష్టికి తీసుకువెళ్లారు. తమ భూములకు వంశధార నీరు అందడం లేదని, దీంతో నారుమడులు ఎండిపోతున్నాయని వాపోయారు. అయితే నరసన్నపేట, టెక్కలి ఎమ్మెల్యేల అండదండతో ఆ రెండు నియోజకవర్గ రైతులు నీటిని దిగువకు వెళ్లకుండా చూస్తున్నారని పలాస ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. దీంతో ఆమె టెక్కలి ఎమ్మెల్యే, మంత్రి అచ్చెన్నాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి వంశధార నీటి సమస్యను తీసుకువెళ్లి.. తమ నియోజకవర్గ రైతులకు న్యాయం చేయాలని కోరారు. అయినప్పటికీ వారు పెద్ద స్పందించలేదు. వంశధార నీటిని పలాస నియోజకవర్గానికి విడిచిపెట్టకపోతే ఆందోళనకు దిగుతామని ఎమ్మెల్యే శిరీష హెచ్చరికలు చేయడంతో మంత్రి అచ్చెన్నాయుడు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పలాస నియోజకవర్గానికి నీరందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ అధికారులు నరసన్నపేట నియోజకవర్గంలో రైతులు వంశధార నీటిని వాడుకోకుండా అడ్డుకట్ట వేశారు. దీంతో అక్కడి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తన నియోజకవర్గ రైతులకు అండగా నిలిచి అడ్డుకట్టను తొలగించారు. దీంతో ఇరిగేషన్ అధికారులు మౌనం పాటించారు. ఈవిషయం తెలుసుకున్న పలాస ఎమ్మెల్యే నరసన్నపేట ఎమ్మెల్యేతో మాట్లాడగా ఈనెల 12 అర్ధరాత్రి తర్వాత నీటిని వదిలేస్తామని చెప్పారు. అయితే శిరీష మాత్రం 12న అర్ధరాత్రి వరకూ వేచిచూస్తామని, ఆ తర్వాత నీటి విడుదలను అడ్డుకుంటే సహించేది లేదంటూ బహిరంగంగానే ప్రకటన చేశారు. అంతేగాకుండా జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ నీటి విడుదలపై వినతిపత్రం సైతం అందజేశారు. పలాస నియోజకవర్గానికి వంశధార నీరు విడుదలకు సహకరించాలని రైతులతో కలిసి ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.

## నీరు విడుదల చేయకుంటే ఉద్యమిస్తాం

* పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస, ఆగస్టు 11 (వార్త):** పలాస నియోజకవర్గానికి వంశధార నీరు విడుదల చేయకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. నరసన్నపేట, టెక్కలి నియోజకవర్గ రైతులు వంశధార కాలువ నీటిని ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారన్నారు. శివారు ప్రాంతాలకి సాగునీరు ఎందుకు రావడం లేదని అధికారులను ప్రశ్నిస్తే ముందు ఉండే రైతులు సాగునీటిని అడ్డుకోవడం వల్లనే నీరు చేరడం లేదని వారు చెబుతున్నారన్నారు. సాగునీటిని అడ్డుకునే రైతులకి నరసన్నపేట ఎమ్మెల్యే వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి కూడా శివారు రైతులకి సాగునీరు అందని దుస్థితిని తెలియజేశానని ఆయన సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామినిచ్చారన్నారు. ముందు ఉన్నాం కదాని సాగునీటిని రైతులు అడ్డుకోవడం సరికాదన్నారు. శివారు ప్రాంత రైతుల పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలన్నారు. పది రోజుల పాటు శివారు ప్రాంత రైతులకి సాగునీటిని అందిస్తే సరిపోతుందని, మా చెరువులను నింపుకుంటామన్నారు. మంగళవారం నుంచి ఎవరైనా సాగునీటిని అడ్డుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.



ఎంతవరకైనా వెళ్తామన్నారు. వంశధార నీటిపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకి హక్కు ఉందన్న విషయాన్ని అందరూ గుర్తించుకోవాలన్నారు. లేని పక్షంలో పలాస నియోజకవర్గ రైతుల పక్షాన ఉద్యమించేందుకు వెనుకాడబోమని ఆమె స్పష్టంచేశారు. అంతకుముందు ఆమె శ్రీకాకుళంలోని గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# 15న ప్రతి ఇంటా.. మువ్వన్నెల రెపరెపలాడాలి

* మంత్రి అచ్చెన్నాయుడు * దేశభక్తి జ్వాలతో సాగిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**శ్రీకాకుళం, ఆగస్టు 11 (వార్త):** దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్ర మం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోందని రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం శ్రీకాకుళంలో సూర్య మహల్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకు జరిగిన జాతీయ పతాక ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లాలో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్-2047 సంకల్పానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, 'హర్ ఘర్ తిరంగా'లో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు. జాతీయ పతాకాన్ని ఇంటిపై ఎగుర వేయడంతో పాటు, సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో జెండాతో ఫోటోలు తీసి సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇప్పటికే కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. వాలంటీర్ రిజిస్ట్రేషన్ లను వెబ్సైట్ https://harghartiranga.com/become-volunteer చేయాలని అదేవిధంగా సెల్ఫీలను తీసుకొని వెబ్సైట్ https://harghartiran-ga.com /selfieలో అప్లోడ్ చేయాలని కోరారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష పలు కళాశాలల విద్యార్థులు, యువకులు, అధికారులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు ఉద్దానంలో సీపీఐ నేత నారాయణ పర్యటన



**మందస, ఆగస్టు 11(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన రాంపురం ప్రాంతంలో సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పర్యటించనున్నారు. కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తారని కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు తెలిపారు. ఉదయం 9గంటలకు ఆయన పర్యటన ప్రారంభమవుతుందని, వామపక్షపార్టీలు, ప్రజా సంఘాలు కూడా కార్యక్రమంలో పాల్గొంటాయన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అన్నదాత సుఖీభవ అంటూ రైతన్నల ర్యాలీ



**నరసన్నపేట-జలుమూరు, ఆగస్టు 11 (వార్త):** నరసన్నపేట లో రైతన్నలు చంద్రన్నా...సుఖీభవ అంటూ కదం తొక్కారు. సుమారు 200 ట్రాక్టర్లతో నరసన్నపేట మార్కెట్ యార్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ఎత్తున కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7వేలు జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు దగా పడ్డారారుని మద్ధత చంద్రబాబుగారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర కల్పిస్తూ దాదాపు 64లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి 24గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత చంద్రబాబుగారిది. ఆక్వా, వరి, అరటి, మామిడి రైతులు ఇలా అన్ని వర్గాల రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. సూపర్ సిక్స్ పథకాలపై హేళన, అపహాస్యం చేసిన వైసీపీ నేతలు నేడు ముక్కుమీద వేలు వేసుకునే పరిస్థితిని కల్పించిన ఘనత చంద్రబాబుగారిది. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగష్టు నెలలో టీడీపీకి సంక్షోభం ఉందని గతంలో చాలా విమర్శలు ఉండ్డేవి...కానీ నేడు చంద్రబాబుగారు ఈ ఆగష్టు నెలను సంక్షేమంగా మార్చేశారు. ఈ నెలలో 1లక్ష మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, త్వరలోనే ఆటో డ్రైవర్లకు శుభవార్త వంటి పథకాలతో రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా మలిచిన ఘనత చంద్రబాబుగారిది. రైతుల ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ట్రాక్టర్ మీద చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో ఏమేమి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశారో వాటి వివరాలన్నింటినీ కటౌట్లుగా వేసి అంకెలు, సంఖ్యలు వేసి ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నీటి సంఘం అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు-టెక్కలికి ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి



**కొత్తూరు, ఆగస్టు 11(వార్త):** కొత్తూరు నుంచి టెక్కలికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని తక్షణమే పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ డివిజన్ కేంద్రాల విభజన అనంతరం 2024లో టెక్కలి డిపో నుంచి కొత్తూరుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికీ, కొద్ది రోజుల్లోనే ఆ సేవలను రద్దు చేయడం అన్యాయమని వాపోయారు. ప్రభుత్వ కార్యాలయాలు, డివిజన్ స్థాయి అధికారులను కలిసే అవసరంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని ప్రసాద్ హెచ్చరించారు.

## టిడ్కో ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తాం



**పలాస, ఆగస్టు 11(వార్త):** టిడ్కో ఇళ్ల సమస్యలను పరిష్కారం చేస్తామని పలాస మున్సిపల్ కమిషనర్నడిపేన రామారావు హామీ ఇచ్చారు. సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జనన, మరణ సర్టిఫికెట్లు, 11వ వార్డు లో వీధి దీపాల మరమ్మతులు, వంటి పలు సమస్యలపై మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు -2, డెత్ సర్టిఫికెట్లు కొరకు-04, జనన సర్టిఫికెట్లు కొరకు-4, వీధి దీపాల మరమ్మత్తుల కొరకు-4 దరఖాస్తు అందాయి. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

# యూరియా కొరత - రైతన్న వ్యధ

**-మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన**




**కొత్తూరు, ఆగస్టు 11(వార్త):** రాష్ట్రంలో తీవ్రమైన యూరియా కొరత రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. పంటల పెరుగుదల దశలో అత్యవసరమైన ఎరువులు అందుబాటులో లేకపోవడం కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆమె ఈ సందర్భంగా విమర్శించారు. పంటలు వేసే సమయంలో యూరియా అత్యవసరం, కానీ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా యూరియా లభ్యం కావడం లేదు రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఎక్కడ లభించినా అధిక ధరలకు అమ్ముడవుతోంది. ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక ఎకరాకు 75 కిలోల యూరియా అవసరం అని గుర్తించినప్పటికీ, మొదటి విడతలో కేవలం 25 కిలోలు మాత్రమే ఇవ్వడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. దీంతో పత్తి, చెరుకు, కూరగాయలు సాగు చేసే రైతులు ప్రైవేటు డీలర్ల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో వరి నాట్లు మొదలైన వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా సరిపడా యూరియా అందించేవారని, అందువల్ల ఎక్కడా కొరత తలెత్తలేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలకు సరిపడా కేటాయింపులు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం మాదిరిగా యూరియా సరఫరా చేస్తే సమస్య వెంటనే పరిష్కారమవుతుందని సూచించారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## జలుమూరు రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సెలింగ్

**జలుమూరు, ఆగస్టు 11 (వార్త):** జలుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్సై అశోక్ బాబు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో నేర ప్రవృత్తి కలిగిన వారితో మాట్లాడి సత్ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు. ఎటువంటి గొడవలకు పాల్పడవద్దని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.



# క్రీడల్లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినిలు

**-అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినిలు**


**మందస, ఆగస్టు 11(వార్త):** కేజీబీవీ విద్యార్థినిలు క్రీడల్లో సత్తా చూపారు. మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న ఎ. పూర్ణిమ, బి.భావన మంచి ప్రతిభ చూపారు. 36వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో పూర్ణిమ జావెలిన్త్రోలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్తో బంగారు పతకం కైవసం చేసుకుంది. బి.భావన టార్గెట్బాల్ మిక్స్డ్ టోర్నమెంట్లో తృతీయ స్థానంలో సాధించింది. కేజీబీవీలో ఓ వైపు మంచి విద్యను ఉపాధ్యాయినిలు అందిస్తునే.. విద్యార్థిని లను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతు న్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి, కేజీబీవీ విద్యాలయానికి మంచి పేరు తీసుకువచ్చిన విజేతలు పూర్ణిమ, భావనను ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతి, పీఈటీ జి.సంతోషి, బి.భాగ్యలక్ష్మి, ఎల్.లలితకుమారి, ఎం.ఇంద్రావతి, ఎల్.లావణ్య, ఎస్.మీనా, పి.భవాని, బి.భాగ్యలక్ష్మి, ఎస్. భాగ్యలక్ష్మి, పి.పావని, బి.అశ్విని, ఆర్.ఉమాసుందరి, కె.వీరమణిలతో పాటు వీరగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ అభినందించారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఉప రాష్ట్రపతి పదవికి సిక్కోలు వాసి నామినేషన్



**జలుమూరు, ఆగస్టు 11(వార్త):** కొడితే కుంభస్థలాన్ని కొట్టాలి అనుకున్నాడో లేక ఏదో ఒక రకంగా సెన్సేషన్ అవ్వాలని అనుకున్నాడో ఏకంగా ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన నాయుడు గారి రాజశేఖర్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి గా నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి ఎన్నికల అధికారికి అందచేశారు. గతంలో కూడా ఈయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా రెండుసార్లు (2017, 2022) పోటీ చేశారు.



## కొత్తూరులో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**కొత్తూరు, ఆగస్టు 11(వార్త):** కొత్తూరులో పారిశుధ్య కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ పడాల కృష్ణవేణి, సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలు వీధుల్లో శుభ్రతా పనులు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి చోడవరపు వీధి, బోర వీధి, రెల్లి వీధి, బీసీ కాలనీ, బజార్ వీధుల్లోని మురుగు కాల్వలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో చోడవరపు గోవిందరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్ పంపిణీ



**జలుమూరు, ఆగస్టు 11 (వార్త):** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందిస్తున్న హ్యాండ్ బుక్కులను ఎంఈఓ బమ్మిడి మాధవరావు సోమవారం అందజేశారు. జలుమూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటి, రెండు తరగతులకు సంబంధించి హ్యాండ్ బుక్కులను అందించామన్నారు. ఆయన మాట్లాడుతూ.. అకాడమిక్ సామర్థ్యం పెంచే దిశగా ఇవి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరుస క్రమంలో వరి నాట్లు



**సరుబుజ్జిలి, ఆగస్టు 11(వార్త):** రావివలస గ్రామంలో శ్రీకాకుళం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ సార్ ఆదేశాలు మేరకు ఎంటీ సూర్యనారాయణ, డీఎంఎంటీ సురేష్ ఆధ్వర్యంలో తిరుపతిరావు పొలంలో బీజామృతంతో నారు శుద్ధి చేసి చిగుళ్లు తుంచి వరుస క్రమ పద్ధతిలో నాటించారు. దీంతో సూర్యరశ్మి, గాలి బాగా తగలడంతో పిలకలు ఎక్కువ పెరిగి మంచి దుబ్బు తయారై మొక్క ఆరోగ్యవంతంగా పెరిగి మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ ద్రావణాల గాని కషాయాలు గాని పిసికారి చేయడానికి వీలుగా ఉంటుంది. అలానే చిగుళ్ళు తుంచటం వల్ల కాండం తొలిసే పురుగు యొక్క అవశేషాలు మరియు గుడ్డు దశను నివారించవచ్చు అని రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి ఏఈఓ అశోక్, ఈశ్వరరావు, ఐసిఆర్పి లు తిరుపతిరావు, సుమ, పూర్ణారావు, రైతులు పాల్గొన్నారు.

## వినాయకచవితికి పందిరి రాట

**-తొలి పూజ కోసం దువ్వాడ భూరి విరాళం**

**పలాస, ఆగస్టు 11(వార్త):** ఈనెల 27న జరగనున్న వినాయక చవితి సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోగల శివాజీ నగర్ షిరిడి సాయి సంస్థ ట్రస్ట్ చైర్మన్ దువ్వాడ శ్రీధర్(బాబా) వినాయక చవితి కోసం సోమవారం బూరివిరాళం అందజేశారు. ముందస్తుగా పందిరిరాట కార్యక్రమంను అనిల్ పంతులు పూజలు చేశారు. పందిరిరాట కోసం వేద పండితులు వైభవంగా పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో కిల్లి ఆనంద్, పిట్ట రవికుమార్,మార్పు శ్యామ్,కోర్ల దుర్యోధన, శేఖర్, బెళ్ళాల నారాయణ రావు,డీల్, మూల దయాకర్, బెళ్ళాల కార్తీక్, మన్మధ, రవి, కె మధు, శివాజినగర్ మహిళలు పాల్గొన్నారు.



# క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**-జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి**



**పలాస, ఆగస్టు 11(వార్త):** వచ్చే నెల 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను సత్వరమే గుర్తించి రాజీచేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి అన్నారు. పలాస ఆవరణలో సోమవారం పలాస కోర్టులో ఏ పి పి, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశము నిర్వహించారు. పెండింగ్ లో గల ఆ కేసులలో కక్షిదారులందరులకు నోటీసులు ఇచ్చి, రాజీ కొరకు ప్రయత్నం చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సూర్యనారాయణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పి.రమే ష్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మల్లికార్జున రావు, వజ్రపుకొత్తూరు, కాశిబుగ్గ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అశోక్ పెళ్లిరోజు..సేవా కార్యక్రమాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 11(వార్త):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ పెళ్లి రోజు సందర్భం గా స్థానిక అర్ టి సి కాంప్లెక్స్ ఆవరణలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రెడ్డిక బి సి సాధికారత సమితి చైర్మన్ కొండ శంకర్ రెడ్డి ఆద్వర్యం లో రక్తదాన శిబిరం, నిర్వహించారు. సుమారు 70మంది రక్త దానం చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా సుమారు 100 మందికి వస్త్ర దానం చేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య, జనసేన నాయకులు దాసరి రాజు, మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీ రావు, తిప్పన రమణ రెడ్డి, శంకర్ నారాయణ ఆసి లీలా రాణి,సి పి రెడ్డి, ధర్మరాజు,కృష్ణయ్య, వెంకట్, సంతోష్,విసు, నారాయణ బెహారా,కాళ్ల దిలీప్,జన్నెల సంతోష్,కాళ్ల జయ దేవ్, చిన్న,హైమ,శ్రీను, దొరబాబు, నందికి జానీ,శేఖర్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మరియు శంకర్ లకు సన్మానించారు.

# నవ ధాన్యాల సాగులో పంటకోత ప్రయోగం

**మందస, ఆగస్టు 11(వార్త):** నవ ధాన్యాల సాగులో పంటకోత ప్రయోగంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల ఇంఛార్జి సింగుపురం కుమారి పొలంలో సీసీఈ చూపించడం జరిగింది. మందస మండలంలోని హరిపురం గ్రామంలో 5 సంవత్సరాలుగా నవధాన్యాలు సాగును మొదట 9రకాల విత్తనాలతో ప్రారంభించి, ప్రస్తుతం ఎకరానికి 25కేజీలు, 30రకాల విత్తనాలు, 9జాతులు అంటే, చిరుధాన్యాలు, తృణ ధాన్యాలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతి, దుంప జాతి, పచ్చిరొట్ట ఎరువులు, బీజమృతంతో శుద్ధి చేసి, 200కేజీల ఘన జీవామృతంతో జూన్ 13న వేయడం జరిగిందని నిర్వాహకులు మధుసూదనరావు చెప్పారు. 5ఐ5లో దిగుబడి 49కేజీలు వచ్చిందని తెలిపారు. ఈ విధంగా చేయడంతో పశువులకు వివిధ పోషకాలు కలిగిన ఆరోగ్యకరమైన మేత ఇవ్వగలమన్నారు. 4 రోజుల తర్వాత భూమి లోపల ఉన్న వేర్లు కలియబెట్టి 10 రోజులు కుళ్ళబెట్టిన తర్వాత నీటిని విడిచి పెట్టి నాట్లు వేసుకుంటామన్నారు. కలుపు రాకుండా ఉంటుందని, వర్షాభావం ఉన్నప్పటికీ ఎక్కువ రోజులు పంట వడలి పోకుండా ఉంటుందన్నారు. పంట ఆరోగ్యంగా పెరుగుతుందని, ఎటువంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడక పోయినప్పటికీ, ఒక ఎకరానికి రసాయన రైతులు ఎంత దిగుబడి వస్తుందో, 0.80లలో అంత దిగుబడి వస్తుందని తెలిపారు. పైగా ఖర్చు కూడా కేవలం నాట్లు, గట్లు, దుక్కులకు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు. ఆ విధంగా చూసుకొంటే 6బస్తాలు అదనంగా పంట వస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో సోంపేట డివిజన్ మాస్టర్ ట్రైనర్, యూనిట్ ఇంచార్జి, ఐసీఆర్పీలు కృష్ణవేణి, శ్రావణి, స్వాతి, మహేష్, దేవమ్మ, రైతులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అక్రమంగా పశువులు తరలిస్తున్న లారీ పట్టివేత



**మందస, ఆగస్టు 11(వార్త):** అక్రమంగా పశువులు తరలిస్తున్న లారీని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ పట్టుకున్నారు. మందస మండలంలోని బిన్నళమదనాపురం గ్రామం సమీపంలో గల జాతీయ రహదారి మీదుగా ఒడిశా నుంచి విశాఖపట్నం లారీలో తరలిస్తుండగా 13గేదెలను ఎస్ఐ కె.క్రిష్ణప్రసాద్ తో పాటు పోలీసులు పట్టుకున్నారు. బిన్నళమదనాపురం జాతీయ రహదారిపై ఎస్ఐ క్రిష్ణప్రసాద్ లారీని అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ ను అరెస్ట్ చేసి, పశువుల అక్రమంగా తరలిస్తున్న లారీని సీజ్ చేశామని ఎస్ఐ క్రిష్ణప్రసాద్ చెప్పారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-విద్యుత్ వినియోగదారుల సమస్యల**

**పరిస్కార వేదిక చైర్మన్ సత్యనారాయణ**



**పలాస, ఆగస్టు 11(వార్త):** విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కార వేదిక చైర్మన్ సత్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ విద్యుత్ శాఖ వారి కార్యాలయంలో సిజీఆర్ఎఫ్ క్యాంప్ కోర్టు ను సోమవారం నిర్వహించారు. చైర్మన్ బి.సత్యనారాయణ, కమిటీ సభ్యులు యస్ సుబ్బారావు ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పై ఫిర్యాదులు స్వీకరించారు. వినియోగదారుల ఫిర్యాదులు విచారించిన పిమ్మట తగిన న్యాయం చేస్తాం అని, ప్రతి ఫిర్యాదుదారునకు లిఖితపూర్వకంగా తీర్పును అందిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 20 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ జి సురేష్‌కుమార్ , పలాస డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి. యగ్నేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.కృష్ణ మూర్తి, సోంపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, కాశీబుగ్గ ఏఈ వివేకానంద, పలాస ఏఈ ఏ నాగభూషణం, వజ్రపుకొత్తూరు ఏఈ జీవీ రమణ, సోంపేట ఏఈ జి.రామారావు, కవిటి ఏఈ యు.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తులసయ్యకు నాయకుల పరామర్శ



**మందస, ఆగస్టు 11(వార్త):** కిడ్నీవ్యాధి మరో యువకుడిని బలి తీసుకుంది. పాతికేళ్ళు నిండని ఈశ్వరరావు అనే వ్యక్తిని కిడ్నీ రక్కసి మింగేసింది. మందస మండలంలోని బహడపల్లి గ్రామానికి చెందిన మామిడి తులసయ్య కుమారుడు మామిడి ఈశ్వరరావు(25) కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ మరణించారు. అతి చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడిన ఈశ్వరరావు ఆరోగ్యపరంగా గత 8సంవత్సరాల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మరణించారు. మామిడి తులసయ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. విషయం తెలుసుకున్న పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు, అగ్నికుల క్షత్రియ జిల్లా నాయకుడు జుత్తు నీలకంఠం, దువ్వాడ శ్రీధర్(బాబా), గరుడభద్ర సర్పంచ్ గూడ గీతాఈశ్వరరావు, గొర్లె వేణుగోపాల్, డబ్బీరు నాగభూషణ్, అభ్యుదయవాది జినగ కృష్ణారావు, కూన హేమాచలం, జినగ రాంనరేష్, కంచరాన మధు తులసయ్యను పరామర్శించారు. మృతుడు మామిడి ఈశ్వరరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# ఆన్‌లైన్ 2.0 వెర్షన్‌లో మహిళా సంఘాల వివరాలు



**ంందస, ఆగస్టు 11(వార్త):** గ్రామీణ మహిళా సంఘాల లెక్కలన్నీ క్షుణ్ణంగా ఆన్ లైన్ లోకి 2.0వెర్షన్ ద్వారా పొందుపరచడానికి అన్ని సంఘాలకు గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందస క్లస్టర్ కేంద్రంలో సిబ్బంది శిక్షణ, సమీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మన డబ్బులు.. మన లెక్కలు కార్యక్రమంలో అందరికీ అర్ధమైనట్లు పుస్తక నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంఘం పొదుపులు, వడ్డీలు, వాటాధనం, పొదుపు సంఘంలో అంతర్గత అప్పులు, బకాయిలు, మ్యాచింగ్ గ్రాంట్ రివాల్వింగ్ ఫండ్స్, స్త్రీనిధి సమృద్ధి డిపాజిట్ లు తదితర అన్ని వివరాలను ఖచ్చితంగా పొందుపరచాలన్నారు. బ్యాంకు రుణాలు శతశాతం మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఆదాయాబివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకొనేటట్లు సంఘ సభ్యులు అందరికీ సమావేశంలో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు స్వామి నాయుడు, దుర్గారావు పాల్గొన్నారు.



## కాశీబుగ్గలో మృతదేహం కలకలం

**పలాస, ఆగస్టు 11(వార్త):** పలాస మున్సిపల్ పరిధిలోని కాశీబుగ్గ పెంటిభద్ర దరి కుంకుమ సాగర్ చెరువు సమీపంలో డెడ్ బాడీ కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి ( 35 ) మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సామాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాల కోసం ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడు సమీపంలో ఉన్న పెంటి భద్రలో నాటు సారా తాగి మద్యం మత్తులో మృతి చెంది ఉంటాడని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పోలారావు 70వ జయంతి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 11(వార్త):** దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ పిలక పోలారావు రెడ్డి 70 వ జయంతి వేడుకలు నిర్వహించారు. బెల్లు పడ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి బోర పుష్ప, చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి,పత్రి తవిటయ్య, చినబాబు, చిన్న,దిలీప్,ఆసి లీలా రాణి, పాత్రో, ప్రసాద్,మోహన్,భీస్మ, మోహన్ రావు,లక్ష్మీ, పార్వతీశం, ఢిల్లీ,యాదవ్ రెడ్డి, తారకేశ్,వెంకట్ స్వామి, కిరణ్, ధర్మరాజు, ఖగపతి,ప్రదీప్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపడలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 11(వార్త):** కూటమి ఏడాది పాలన లోపాలు పై బెల్లు పడా లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూ అర్ కోడ్ స్కానింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, ప్రేమ్‌కుమార్, లక్ష్మీ, కోటి,యాదవ్ రెడ్డి, తేజ, డిల్లీ, రాం మూర్తి, శ్రీరాములు, తిరుపతి, కృష్ణ, భీస్మ,మోహన్ రావు,భోగేష్, ఉమ్మయ్య పాల్గొన్నారు.

## గ్రామాల్లో కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక కమిటీ ప్రచారం

**మందస, ఆగస్టు 11(వార్త):** కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మందస మండలంలోని ఉద్దానప్రాంతంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 12న రాంపురం పంచాయతీలో జరిగే సీపీఐ జాతీయనేత, పొలిట్బ్యూరో సభ్యుడు కె.నారాయణ సమావేశానికి పెద్ద ఎత్తున జనసమీకరణలో భాగంగా సోమవారం రాత్రి ప్రజలను చైతన్య పరిచారు. ప్రతీ ఒక్కరూసమావేశానికి హాజరుకావాలని నాయకులు కోరారు. ఈ సమస్యను జాతీయ సమస్యగా మార్చుడానికి ఇదే మంచి అవకాశమని, బాధిత రైతులతో పాటు ప్రజలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామారావు, సంతోష్, సురేష్, సింహాచలం తదితరులు పిలుపునిచ్చారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546